| మార్కు సువార్త 2వ అధ్యాయము | | Mark Chapter 2 |
|---|---|---|
| ఆయన కొన్ని దినములైన తరువాత మరల కపెర్నహూముకు వచ్చెను. | 1 | And again he entered into **Capernaum** after some days; and it was noised that he was in the house. Matt 4:13, Matt 9:1, Matt 11:23 Mark 1:21 Luke 4:23, Luke 4:31 John 2:12 |
| ఆయన ఇంట ఉన్నాడని తెలిసి అనేకులు కూడి రాగా అక్కడ చాలినంత స్థలము లేకపోయెను. ఆయన వారికి వాక్యము బోధించుచుండగా. | 2 | And straightway many were gathered together, insomuch that there was no room to receive them, no, not so much as about door and he preached the word unto them. |
| ఒక పక్షవాయువు గల మనుష్యుని నలుగురు మోసుకుని ఆయన యొద్దకు తీసుకొనివచ్చిరి. | 3 | And they come unto him, bringing one sick of the palsy, which was borne of four. |
| చాలామంది కూడియున్నందున వారాయన యొద్దకు చేరలేక ఆయన ఉన్న చోట పైకప్పులో సందుచేసి పక్షవాయువు గలవానిని ఆ సందులో గుండా పరుపుతోనే క్రిందికి దింపిరి. | 4 | And when they could not come nigh unto him for the press, they uncovered the roof where he was: and when they had broken it up, they let down the bed wherein the sick of the palsy lay. |
| యేసు వారి విశ్వాసము చూసి – “కుమారుడా, నీ పాపములు క్షమింపబడినవి” అని పక్షవాయువు గలవానితో చెప్పెను. | 5 | When Jesus saw their faith, he said unto the sick of the palsy, *Son, thy sins be forgiven thee.* |
| శాస్త్రులలో కొందరు అక్కడ కూర్చుని, ఇతడీలాగు ఎట్లు చెప్పు చున్నాడు. | 6 | But there was certain of the scribes sitting there, and reasoning in their hearts, |
| ఇది దేవదూషణ కదా, దేవుడొక్కడే తప్ప పాపములు క్షమించగలవాడెవడని తమ హృదయములో ఆలోచించుకొను చుండిరి. | 7 | Why doth this man thus speak blasphemies? who can forgive sins but God only? |
| వారీలాగు ఆలోచించుకొనుట యేసు తన ఆత్మలో తెలిసికొని వారితో “మీ హృదయములలో మీరెందుకీలాగు ఆలోచించుకొను చున్నారు? | 8 | And immediately when Jesus perceived in his spirit that they so reasoned within themselves, he said unto them, *Why reason ye these things in your hearts?* |
| ఈ పక్షవాయువుగల వానితో నీ పాపములు క్షమించబడియున్నవని చెప్పుట సులభమా? నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుమని చెప్పుట సులభమా? | 9 | *Whether is it easier to say to the sick of the palsy, Thy sins be forgiven thee; or to say, Arise, and take up thy bed, and walk?* |
| అయితే పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెను” | 10 | *But that ye may know that the Son of man hath power on earth to forgive sins,* (he saith to the sick of the palsy,) |
| అని వారితో చెప్పి, పక్షవాయువు గల వానిని చూచి- “నీవు లేచి నీ పరుపెత్తుకొని ఇంటికి పొమ్మని నీతో చెప్పుచున్నాను” అనెను. | 11 | *I say unto thee, Arise, and take up thy bed, and go thy way into thine house.* |
| వెంటనే అతడు లేచి పరుపెత్తుకొని వారందరి యెదుట నడచుచు పోవగా వారందరువిభ్రాంతినొందిమనము ఇటువంటికార్యములు ఎన్నడును చూలేదని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి. | 12 | And immediately he arose, took up the bed, and went forth before them all; insomuch that they were all amazed, and glorified God, saying, We never saw it on this fashion. |
| ఆయన సముద్ర తీరమున మరల నడచి వెళ్ళుచుండగా జనులందరు ఆయన దగ్గరకు వచ్చినప్పుడుఆయన వారికి బోధించెను | 13 | And he went forth again by the sea side; and all the multitude resorted unto him, and he taught them. |
| ఆయన ఆ మార్గమున వెళ్ళుచు, సుంకపు మెట్టు నొద్ద కూర్చునియున్న అల్ఫయి కుమారుడైన లేవిని చూచి "నీవు నన్ను వెంబడింపుము” అని చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను. | 14 | And as he passed by, he saw **Levi** the son of Alphaeus sitting at the receipt of custom, and said unto him, *Follow me.* And he arose and followed him. Matt 9:9, Luke 5:27 |
| అతని ఇంట ఆయన భోజనమునకు కూర్చుండియుండగా సుంకరులును పాపులును అనేకులు యేసుతోను ఆయన శిష్యులతోను కూర్చుండియుండిరి. వారిలో చాలామంది ఆయనను వెంబడించువారు. | 15 | And it came to pass, that, as Jesus sat at meat in his house, many **publicans** and sinners sat also together with Jesus and his disciples: for there were many, and they followed him. Matt 9:10, Matt 11:19, Luke 5:29 |
| పరిసయ్యులలో నున్న శాస్త్రులు ఆయన సుంకరులతోను, పాపులతోనుకలసి భుజించుట చూచి ఆయన సుంకరుల | 16 | And when the scribes and Pharisees saw him eat with publicans and sinners, they said unto his disciples, **How is it that he eateth and drinketh with publicans and** |

| | | |
|---|---|---|
| తోను, పాపులతోను కలసి భుజించుచున్నాడేమని ఆయన శిష్యులను అడుగగా, | | sinners? Matt 9:11. Luke 5:30. Luke 15:1 |
| యేసు ఆ మాటలు విని– "రోగులకే గాని ఆరోగ్యముగల వారికి వైద్యుడక్కరలేదు నేను పాపులనే పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు" అని వారితో చెప్పెను. | **17** | Then Jesus heard it, he saith unto them, *They that are whole have no need of the physician, but they that are sick: I came not to call the righteous, but sinners to repentance.* |
| ఆరోజులలో యోహానుశిష్యులును, పరిసయ్యులును ఉపవాసము చేయుచుండెడి వారు. వారిలో కొందరాయన దగ్గరకు వచ్చి– యోహాను శిష్యులును, పరిసయ్యుల శిష్యులును ఉపవాసము చేసెదరుగాని నీ శిష్యులు ఉపవాసము ఎందుకు చేయరని అడుగగా, | **18** | And the disciples of John and of the Pharisees used to **fast**: and they come and say unto him, Why do the disciples of John and of the Pharisees fast, but thy disciples fast not? Matt 9:14. Luke 5:33. Luke 18:12 |
| యేసు"పెండ్లికుమారుడు తమతోకూడ వున్న కాలమున పెండ్లియింటివారు ఉపవాసముచేయదగునా? పెండ్లి కుమారుడు తమతో ఉన్నంత కాలము ఉపవాసము చేయదగదు, గాని | **19** | And Jesus said unto them, *Can the children of the bridechamber fast, while the bridegroom is with them? as long as they have the bridegroom with them, they cannot fast.* |
| పెండ్లి కుమారుడు వారి యొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును ఆ దినములలోనే వారు ఉపవాసము చేసెదరు. | **20** | *But the days will come, when the bridegroom shall be taken away from them, and then shall they fast in those days.* |
| ఎవడును పాతబట్టకు క్రొత్తగుడ్డ మాసిక వేయడు. వేసిన యెడల ఆ క్రొత్త మాసిక పాత బట్టను వెలితిపరచును. చినుగు మరి ఎక్కువగును. | **21** | *No man also seweth a piece of new cloth on an old garment: else the new piece that filled it up taketh away from the old, and the rent is made worse.* |
| ఎవడును పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసము పోయడు. పోసిన యెడల ద్రాక్షారసము ఆ తిత్తులను పిగుల్చును. రసమును, తిత్తులును చెడిపోవును. అందుకే క్రొత్త ద్రాక్షారసము క్రొత్త తిత్తులలోనే పోయవలెను" అని చెప్పెను. | **22** | *And no man putteth new wine into old bottles: else the new wine doth burst the bottles, and the wine is spilled, and the bottles will be marred: but new wine must be put into new bottles.* |
| ఆయన విశ్రాంతి దినమున పంటచేలలో బడి వెళ్ళుచుండగా మార్గములో శిష్యులు పంట వెన్నులు త్రుంచుచుండిరి. | **23** | And it came to pass, that he went through the **corn** fields on the sabbath day; and his disciples began, as they went, to pluck the ears of corn. Deut 23:25, Matt 12:1 |
| అందుకు పరిసయ్యులు యేసుతో– విశ్రాంతి దినమున చేయకూడనిది నీ శిష్యులేల చేయుచున్నారని యడుగగా, | **24** | And the Pharisees said unto him, Behold, why do they on the sabbath day that which is not lawful? |
| యేసు వారితో– "తానును తనతో నున్నవారును ఆకలిగొనినందున దావీదునకు అవసరము వచ్చి నప్పుడు అతడు చేసినది మీరెరుగరా? | **25** | And he said unto them, *Have ye never read what David did, when he had need, and was an hungred, he, and they that were with him?* |
| అబ్యాతారు ప్రధాన యాజకుడైయుండగా దైవ మందిరములోనికి వెళ్ళి యాజకులే గాని ఇతరులు తినకూడని సముఖపు రొట్టెలు తాను తిని తనతో ఉన్నవారికిచ్చెను గదా?" అని చెప్పెను. | **26** | *How he went into the house of God in the days of Abiathar the high priest, and did eat the shewbread, which is not lawful to eat but for the priests, and gave also to them which were with him?* |
| మరియు, "విశ్రాంతి దినము మనుష్యుల కొరకే నియమించబడెను గాని మనుష్యులు విశ్రాంతి దినము కొరకు నియమింప బడలేదు. | **27** | And he said unto them, *The sabbath was made for man, and not man for the sabbath:* |
| అందువలన మనుష్య కుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువైయున్నాడు" అని చెప్పెను. | **28** | *Therefore the Son of man is Lord also of the sabbath.* |